॥ ధ ను ర్మా సో త్స వ ము ॥ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ॥

॥ రచన : శ్రీమతి తెలికిచర్ల కందిడై సీతమ్మ గారు – 22.12.2021 ॥

॥ సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ॥

॥ గానం : శ్రీ కె. ఉదయ భాస్కర్, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, తి.తి.దే. ॥

01. పల్లవి : నారీ మణులకు నాయక మణివై ।
నారాయణు తిరునామము పాడగ రమ్మా ।
నాలుగు దిశలలోనను భరద్వాజ ।
పక్షులు కీచు కీచని కూసెడి ధ్వని వినలేదా ॥

॥ నారీమణులకు ॥

02. చరణం : విరుల పరిమళము వెదజల్లగ కురుల్ ।
కర కంకణములు ఘల్లన గోపికలు ।
కరములు జూచుచు కౌతుక మొప్పగ ।
పెరుగును చిలికెడి పెను రవమును వినలేదా ॥

॥ నారీమణులకు ॥

03. చరణం : నేరని యట్టుల నిదురించెదవో ।
తెరువుమా వాకిలి తెలివిగ నికనైనా ।
ఇందరి లోపల సుందరీ నీవు లేక ।
అంధత కల్గెనో మందయానరమ్మా ॥

॥ నారీమణులకు ॥

- - -